# సౌర కుటుంబం (సోలార్ ఫ్యామిలీ)

పల్లవి : సూర్యుని చుట్టూ తిరిగేనంట ఎనిమిది గ్రహాలు
బుధుడి నుండి నెప్ట్యూన్ దాకా గిరాగిరా తిరిగేను ॥2॥
మనమున్న భూమి మాత్రము
ముచ్చటగా తిరిగేను మూడో స్థానంలో ॥సూర్యుని॥

చరణం: బుధుడు శుక్రుడు భూమి కుజుడూ ఓ జట్టు
గురుడు శని వరుణుడు ఇంద్రుడూ ఒక జట్టు ॥2॥
మధ్యలోన ఉండెను ఆస్టరాయిడ్ బెల్టు ॥సూర్యుని॥

చరణం: గ్రహాలతో కుటుంబము బంధువులే ఉపగ్రహాలు
అప్పుడప్పుడూ వచ్చు అతిథులుగా తోకచుక్కలు ॥2॥
మరుగుజ్జు గ్రహాలు ఉల్కలే మనకున్న మిత్రులు ॥సూర్యుని॥

చరణం: మన పుట్టినిల్లు భూమి మన మామ చందమామ
చల్లని వెన్నెల ఇచ్చును రాతిరి వేళల్లోన ॥2॥
గ్రహణాలు అంటే మామతో దోబూచులాటలే ॥సూర్యుని॥

చరణం: పాలపుంతలోన మనది ముచ్చటైన ఇల్లంట
జీవముతో కళకళలాడే మన భూమి అద్భుతమంట ॥2॥
సౌర - కుటుంబం తీరు చూడ కన్నుల పంట ॥సూర్యుని॥

IGNITE PHYSICS
THINK BETTER
ignitephysics.weebly.com

రచన
భాను.సి.పవని

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

రచన
P.BHANU CHANDRA MURTHY - 8121445688
SA(PS) – K.G.MUNICIPAL GIRLS HIGH SCHOOL
PERALA - CHIRALA - PRAKASAM DISTRICT.